క్లుప్తంగా

20, 21 తేదీల్లో
జిల్లా స్థాయి ఎంపికలు

నాగమల్లితోట జంక్షన్ (కాకినాడ సిటీ): జిల్లా క్రీడాప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 20, 21 తేదీల్లో శాప్ లీగ్ పోటీలకు జిల్లా స్థాయి ఎంపికలు నిర్వహిస్తున్నట్లు జిల్లా క్రీడాభివృద్ధి అధికారి వి.సతీష్‌కుమార్ శుక్రవారం తెలిపారు. స్థానిక జిల్లా క్రీడామైదానంలోని వెయిట్ లిఫ్టింగ్ హాల్‌లో 20న అండర్–17 బాలురు, బాలికలు, జూనియర్స్ విభాగంలో అండర్–20 పురుషులు, మహిళలు ఎంపికలు నిర్వహిస్తామన్నారు. 21న అథ్లెటిక్స్‌లో జూనియర్స్ విభాగంలో అండర్–16 బాలురు, బాలికలకు, 600 మీటర్ల పరుగు, హైజంప్, లాంగ్ జంప్, జావలిన్‌త్రో, షార్ట్‌పుట్ బాలురకు 600 గ్రాములు, బాలికలకు 500 గ్రాములు, అండర్–20 విభాగంలో 100, 400, 800 మీటర్ల పరుగు, హైజంప్, లాంగ్ జంప్, జావలిన్‌త్రో, 400 మీటర్ల రిలేలో ఎంపికలు జరుగుతాయన్నారు. ఆసక్తి గలవారు హాజరుకావాలని డీఎస్‌డీఓ సతీష్ కుమార్ తెలిపారు.

ముగిసిన స్విమ్మింగ్ పోటీలు



పారా స్విమ్మింగ్ పోటీలలో విజేతలతో డీఎస్‌డీఓ సతీష్‌కుమార్ తదితరులు

నాగమల్లితోట జంక్షన్ (కాకినాడ సిటీ): పారా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో కాకినాడ జిల్లా క్రీడా మైదానంలో శుక్రవారం పారా స్విమ్మింగ్ పోటీలు ఉత్సాహంగా నిర్వహించారు. సబ్ జూనియర్స్ విభాగంలో నిర్వహించిన ఈ పోటీలకు 70 మంది హాజరయ్యారు. పోటీలను డీఎస్‌డీఓ సతీష్‌కుమార్ ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు. కార్యక్రమంలో అసోసియేషన్ కార్యదర్శి రామస్వామి, డీఎస్ఏ స్విమ్మింగ్ కోచ్ అప్పలనాయుడు పాల్గొన్నారు. డీఎస్‌డీఓ సతీష్‌కుమార్ మాట్లాడుతూ పట్టుదల, కృషి ఉంటే ఏదైనా సాధించవచ్చునన్నారు. అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని క్రీడాకారులను ఉత్తేజపరిచారు. 50 మీటర్ల ఫ్రీ స్టైల్, 100 మీటర్ల ఫ్రీ స్టైల్, 50 మీటర్ల బ్రెస్ట్‌స్ట్రోక్, 100 మీటర్ల బ్యాక్‌స్ట్రోక్‌లో పోటీలు నిర్వహించగా, విజేతలకు డీఎస్‌డీఓ సతీష్‌కుమార్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లాల పారా స్విమ్మింగ్ సంఘ ప్రతినిధులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

అంబాజీపేట కొబ్బరి మార్కెట్



కొబ్బరి రకం	ధర (రూ.ల్లో)
కొత్త కొబ్బరి (క్వింటాల్)	20,000 – 22,500
కొత్త కొబ్బరి (రెండో రకం)	10,500 – 12,000
కురిడీ కొబ్బరి (పాతవి)	
గండేరా (వెయ్యి)	25,000
గటగట (వెయ్యి)	22,000
కురిడీ కొబ్బరి (కొత్తవి)	
గండేరా (వెయ్యి)	24,000
గటగట (వెయ్యి)	21,000
నీటికాయ	
పాత (ముక్కుడు)కాయ (వెయ్యి)	15,000 – 16,000
కొత్త (పచ్చి)కాయ (వెయ్యి)	15,000 – 16,000
కొబ్బరి నూనె (15 కిలోలు)	5,000
కిలో	350

ఆత్మ రక్షణకు ఉచిత శిక్షణ



జూడో సమ్మర్ ఫ్రీ కోచింగ్ క్యాంప్‌లో శిక్షణ పొందుతున్న విద్యార్థులు



జూడోలో తమపై దాడికి వచ్చిన వ్యక్తిని పడగొట్టే టెక్నిక్స్ ప్రదర్శిస్తున్న విద్యార్థులు

- జగ్గంపేటలో జూడో ఫ్రీ సమ్మర్ కోచింగ్ క్యాంప్
- ఉత్సాహంగా పాల్గొంటున్న 50 మంది విద్యార్థులు



జగ్గంపేట: వేసవి సెలవులను వృథాగా గడపకుండా విద్యార్థులకు మానసిక, శారీరక ఉల్లాసం కలగచేసేందుకు జిల్లా స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో జగ్గంపేటలో జూడో ఫ్రీ సమ్మర్ కోచింగ్ క్యాంప్ స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరుగుతోంది. జగ్గంపేటకు చెందిన జూడో జిమ్ కోచ్, బ్లాక్ బెల్ట్ 6డాన్ కరాటే మాస్టర్ తాండ్రోతు వెంకట రమణ విద్యార్థినీవిద్యార్థులకు శిక్షణ ఇస్తున్నారు. సమ్మర్ కోచింగ్ క్యాంప్ విద్యార్థుల్లో నూతన ఉత్తేజాన్ని కలగచేయడంతో పాటు భవిష్యత్తులో వారు మరింత శ్రద్ధగా శిక్షణ తీసుకుంటే మంచి క్రీడాకారులు కావచ్చని ఆయన తెలిపారు. జూడో ఫ్రీ కోచింగ్ ప్రారంభించి వారం రోజులు అయిందని, 50 మంది విద్యార్థులు పాల్గొంటున్నారని, ఈ క్యాంప్ ఈ నెల 31 వరకూ కొనసాగుతుందని చెప్పారు. జూడో ఒలింపిక్ గేమ్ అని, దీనిలో శిక్షణ కొనసాగించి సబ్ జూనియర్, క్యాడెట్, జూనియర్, సీనియర్ విభాగాలలోను, స్కూల్ గేమ్స్ అండర్ 14, అండర్ 17, అండర్ 19 విభాగాలలో పాల్గొనాలని సూచించారు. జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో నైపుణ్యం ప్రదర్శించి సర్టిఫికెట్లు సాధించగలిగితే ఉన్నత చదువులలోను, ఉద్యోగాలలోను స్పోర్ట్స్ కోటాలో మేలు జరుగుతుందని వివరించారు.

రత్నగిరిపై భక్తుల రద్దీ



సత్యదేవుని దర్శించేందుకు క్యూ లో నిల్చున్న భక్తులు

అన్నవరం: వీర వేంకట సత్యనారాయణ స్వామివారి ఆలయానికి శుక్రవారం వేలాదిగా భక్తులు తరలివచ్చారు. సుమారు 40 వేల మంది భక్తులు స్వామిని దర్శించుకున్నారు. దీంతో భక్తుల క్యూ లు, వ్రత మండపాలు, ఆలయ ప్రాంగణం కిటకిటలాడాయి. సత్యదేవుని దర్శనానికి గంట, అంతరాలయ దర్శనానికి అరగంట పట్టింది. సత్యదేవుని దర్శించిన భక్తులు సప్తగోకులంలో శ్రీకృష్ణుడు, గోవులకు ప్రదక్షిణ చేశారు. అనంతరం రావిచెట్టు వద్ద జ్యోతులు వెలిగించారు. సత్యదేవుని వ్రతాలు రెండు వేలు జరిగాయి.

జాతీయ పవర్ లిఫ్టింగ్ పోటీలు ప్రారంభం



పోటీలను ప్రారంభిస్తున్న ఎంపీ హరీష్‌మాధుర్, ఎమ్మెల్సీ సూర్యనారాయణరావు తదితరులు

అమలాపురం రూరల్: 15వ జాతీయ స్థాయి సబ్ జూనియర్ బాలురు, బాలికల జూనియర్ మెన్ అండ్ ఉమెన్ క్లాసిక్ పవర్ లిఫ్టింగ్ చాంపియన్‌షిప్ పోటీలు అమలాపురంలో శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను అమలాపురం ఎంపీ గంటి హరీష్ మాధుర్, ఎమ్మెల్సీ కుడుపూడి సూర్యనారాయణరావు అమలాపురం సత్యనారాయణ గార్డెన్స్‌లో ప్రారంభించారు. ఈ పోటీలు ఆరు రోజు పాటు కొనసాగనున్నాయని నిర్వాహకులు తెలిపారు.

దేశంలోని 25 రాష్ట్రాల నుంచి సుమారు 900 మంది క్రీడాకారులు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించనున్నారు. ఈ సందర్భంగా ఎంపీ హరీష్ బాలయోగి మాట్లాడుతూ యువత క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించుకొని ఆరోగ్యంగా ఉండాలని పిలుపునిచ్చారు.

ఎమ్మెల్సీ కుడుపూడి సూర్యనారాయణరావు మాట్లాడుతూ ప్రతిభావంతులైన క్రీడాకారులు క్రీడా కోటాలో ఉద్యోగ అవకాశాలు సాధించుకోవాలని సూచించారు. ఆరోగ్యంగా ఉండాలంటే క్రీడలు అవసరమన్నారు. పవర్ లిఫ్టింగ్ ఇండియా ఫెడరేషన్ చాంపియన్‌షిప్ సెక్రటరీ రాజేష్ ఎస్ గొయల్ మాట్లాడుతూ కోనసీమలో ఈ పోటీలు ఏర్పాటు చేసిన నిర్వాహకులను అభినందించారు. శనివారం ఉదయం నుంచి పోటీలు జరుగుతాయని ఆర్గనైజింగ్ సెక్రటరీ కంకిపాటి వెంకటేశ్వరరావు తెలిపారు. ఉపాధ్యక్షుడు మద్ది ప్రభాకరరావు, కల్వకొలను తాతాజీ, చిక్కాల గణేష్, నల్లా పవన్, మోకా సుబ్బారావు, ఏడిద శ్రీను, యనుముల కృష్ణ పద్మరాజు, సౌత్ జోన్ సెక్రటరీ సకల కోటేశ్వరరావు, ఏపీ అధ్యక్షుడు గంటా వెంకటేశ్వర్లు, సకల సూర్యనారాయణ, గారపాటి చంద్రశేఖర్, పప్పుల శ్రీరామ చంద్రమూర్తి, దొమ్మేటి వెంకటరమణ పాల్గొన్నారు.

సరైన సమయంలో చికిత్స అవసరం



డెంగికి సరైన సమయంలో చికిత్స తీసుకోకుంటే, ప్రాణాంతకంగా మారుతుంది. జిల్లాలో డెంగీ వ్యాధి కట్టడికి వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో చర్యలను తీసుకోవడంతోపాటు, ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం.

– డాక్టర్ ఎన్‌వసుంధర, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి, తూర్పుగోదావరి జిల్లా



డెంగీ దోమ

డెంగీతో డేంజర్

- దోమల వృద్ధితో వ్యాప్తి
- నీటి నిల్వలు లేకుండా చూడాలి
- పారిశుధ్యం మెరుగుపర్చుకోవాలి
- నేడు జాతీయ డెంగీ దినోత్సవం

తూర్పుగోదావరి జిల్లాలో ఇలా..

సంవత్సరం	కేసులు
2022	226
2023	160
2024	60
2025	32
2026	18



డెంగ్యూ వ్యాధి నిర్ధారణ పరీక్ష పరికరం

రాయవరం/ఆలమూరు: జ్వరాలలో ప్రమాదకరమైంది, ప్రాణాంతకమైందీ డెంగీ జ్వరం. డెంగీ కారక ఏడిస్ ఈజిప్ట్ దోమ దోసెడు నీళ్లలోనే పెరుగుతుంది. ఇళ్లు, దుకాణాల పరిసరాల్లో వాడి పారేసిన కొబ్బరి బొండాలు, కొబ్బరి చిప్పలు, పాత టైర్లు, కూలర్లు, పూలకుండీలు వంటి ఇతర వస్తువుల్లో నీటి నిల్వల్లో డెంగీ దోమ ఉంటుంది. ప్రజలు తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుని, నీరు నిల్వ లేకుండా చేసుకుంటే డెంగీ కట్టడి సాధ్యమవుతుంది. ఈ ఏడాది ఇప్పటి వరకు తూర్పుగోదావరి జిల్లాలో 18 డెంగీ కేసులు నమోదైనట్టు అధికారిక గణాంకాలు చెబుతున్నాయి. వర్షాకాలం ముందు నుంచే డెంగీతోపాటు ఇతర వ్యాధులపై వైద్యారోగ్యశాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలతోపాటు ప్రతి శుక్రవారం డ్రైడేగా నిర్వహించాల్సిన అవసరం ఉంది. మన ఇల్లు, ఇంటి పరిసరాల్లో నిల్వ నీటిలో అనాఫిలస్, క్యూలెక్స్ ఈడీస్, ఆర్మిజెరిస్ దోమలు పెరుగుతాయి. 'శనివారం జాతీయ డెంగీ దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కథనం.

జాగ్రత్తలు ముఖ్యం

- నీళ్ల కుండీలు, డ్రమ్ములు, గోళాలు, ఓవర్ హెడ్ ట్యాంకులు, సంపులు వంటి వాటిపై దోమలు గుడ్లు పెట్టకుండా మూతలు పెట్టాలి.
- వారానికోసారి నీరు నిల్వ చేసిన పాత్రలను ఖాళీ చేయాలి.

ఇవీ లక్షణాలు

ఏటా డెంగీ బారినపడుతున్న వారి సంఖ్య వందల్లో ఉండగా, అడపాదడపా మరణాలు సంభవించిన ఘటనలు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో చోటు చేసుకున్నాయి. ఈడిస్ ఈజిప్ట్ రకం దోమ కుట్టడం వల్ల తీవ్ర జ్వరం, శరీరంపై ఎర్రని దద్దుర్లు, తీవ్రమైన తల నొప్పి, కండరాలు, కీళ్ల నొప్పి, ఆకలి మందగించడం, ఎర్ర రక్తకణాలు (ప్లేట్‌లెట్స్) తగ్గిపోతాయి. చిగుళ్ల లేదా ముక్కు నుంచి రక్తస్రావం, మూత్రం, మలం లేదా వాంతిలో రక్తం, శ్వాస ఆడకపోవడం, అలసిపోవడం, చిరాకు వంటి లక్షణాలు కన్పిస్తాయి. ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి 'ఎలీసా పరీక్ష' చేసుకుని నిర్ధారించుకున్న తర్వాత చికిత్స తీసుకోకువాలి. వృద్ధులు, చిన్నారులు, మధుమేహం బాధితులపై ప్రభావం ఎక్కువగా ఉంటుంది.

- సెప్టిక్ ట్యాంక్ గొట్టంపైన్‌పలచని గుడ్డ చుట్టాలి. దీనివల్ల దోమల నివారించవచ్చు.
- మురుగుకాల్వల్లో ఎప్పటికప్పుడు చెత్తా చెదారం తొలగించాలి.
- ఏ పాత్రలైనా సరే నీరు నిల్వ లేకుండా చూడాలి.
- దోమలు కుట్టకుండాచర్యలు తీసుకోవాలి.
- దోమతెరలు, ఇంటి కిటికీలకు జాలీలు వాడాలి.

కాటన్ సేవలు చిరస్మరణీయం

- జిల్లా పరిషత్ ఛైర్మన్ వేణుగోపాలరావు
- ధవళేశ్వరంలో ఘనంగా సర్ ఆర్థర్ కాటన్ జయంతి



ధవళేశ్వరంలో కాటన్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న జెడ్పీ ఛైర్మన్ వేణుగోపాలరావు

ధవళేశ్వరం: ఆనకట్ట నిర్మాణం ద్వారా ఉభయ గోదావరి జిల్లాలను ధాన్యాగారంగా మార్చిన సర్‌ఆర్థర్ కాటన్ సేవలు చిరస్మరణీయమని జిల్లా పరిషత్ ఛైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు పేర్కొన్నారు. సర్‌ఆర్థర్ కాటన్ జయంతి సందర్భంగా శుక్రవారం ధవళేశ్వరం బ్యారేజీ సెంటర్‌లో ఉన్న కాటన్ విగ్రహానికి వేణుగోపాలరావు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం బ్యారేజీ సెంటర్‌లో ఉన్న మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వేణుగోపాలరావు మాట్లాడుతూ ఆనకట్ట నిర్మాణం ద్వారా లక్షలాది ఎకరాలకు సాగునీరు అందించిన కాటన్ డెల్టా ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారన్నారు.

రిజిస్ట్రేషన్ ఆదాయ లక్ష్యం రూ.1587.03 కోట్లు

కాకినాడ లీగల్: ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ ఆదాయ లక్ష్యాన్ని ప్రభుత్వం సుమారు రూ.292 కోట్ల మేర పెంచింది. 2026–2027 ఆర్థిక సంవత్సరానికి 36 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల ద్వారా రూ.1,587.03 కోట్లు ఆర్జించాలని నిర్ణయించారు. గత ఏడాది రూ.1,294.6 కోట్లు లక్ష్యం కాగా రూ.1,184.49 కోట్ల ఆదాయం వచ్చింది.

కొండగుంటూరు వద్ద దారి దోపిడీ

రాజానగరం: మండలంలోని కొండగుంటూరు వద్ద దారి దోపిడీ జరిగిందని రాజానగరం ఎస్సై జీవీవీ సత్యనారాయణ శుక్రవారం తెలిపారు. వెదురుపాకకు చెందిన గోకెడ సురేష్ ఒక ఫైనాన్స్ సంస్థలో గుమాస్తా పనిచేస్తున్నాడు. అదే గ్రామానికి చెందిన గుడిమెట్ల వెంకటరెడ్డి ఈ నెల 12న సురేష్‌కు రూ.1,35,000 ఇచ్చి రాజమహేంద్రవరంలో ఒక న్యాయవాదికి అందజేయమని చెప్పారు. అదే రోజు అర్ధరాత్రి ఆ సొమ్ముతో కూడిన బ్యాగ్‌తో తన బైకుపై బయలుదేరాడు. కొండగుంటూరు శివారులో మరో బైకుపై వచ్చిన ముగ్గురు కత్తితో బెదిరించి రూ.1,35,000లతోపాటు అతని జేబులో ఉన్న రూ.8 వేలు, సెల్‌ఫోన్ లాక్కుని సంపత్‌నగరం వైపు పారిపోయారు. సురేష్ ఫిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పురపాలక సంఘ కార్యాలయం

ఇ- ప్రొక్యూర్‌మెంట్ టెండరు నోటీసు

ఆర్.ఓ.సి.నెం.5(7)/2025/ఇ1 కొవ్వూరు తేది.15.05.2026

కొవ్వూరు పురపాలక సంఘం APUFIDC నిధులతో మొత్తము రూ.160.00 లక్షల విలువ గల (3) పనులను చేయుటకు టెండర్లను ఇ–ప్రొక్యూరుమెంట్ ప్లాట్ ఫామ్ ద్వారా ప్రకటించబడినది. వివరములకు http://tender.e-procurement.gov.in దర్శించండి.

Sl No.	File Roc.No.	Name of the Work	Grant	Estimate Amount (Rs.in Lakhs)	ECV Amount	Tender Call
1	Roc No. 92/5/2026-E1	Laying Chatru Road beside YSTD in 22nd ward of Kovvur Municipality	APUFIDC	75.00	5155009.00	1st Call
2.	Roc No. 92/1/2026-E1	Providing Internal CC drains at rajiv colony in 1st ward of Kovvur Municipality	APUFIDC	40.00	3962888.00	1st Call
3.	Roc No. 92/4/2026-E1	Construction of CC Road at Satyavathi Nagar from D.No. 15-9-63/3G to 15-9-57/2 (Parallel Roads) in 19th ward of Kovvur Municipality	APUFIDC	45.00	3394162.00	1st Call
		Total		160.00	12512059.00	

1) బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడ్ మొదలు :తేది.16.05.2026న ఉదయం గం.11.30 నుండి
2) బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడ్ ముగింపు :తేది.01.06.2026న సాయంత్రం గం.4.00 నుండి
3) టెండర్లు దాఖలు చేయుటకు ముగింపు :తేది.01.06.2026న సాయంత్రం గం.04.30 వరకు
4) టెండర్లు తెరచుట :తేది.01.06.2026న సాయంత్రం గం.05.00 నుండి

కమీషనర్
కొవ్వూరు పురపాలక సంఘము

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్ట్రెస్డ్ అసెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం

అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ వై. కిరణ్ చంద్ (చీఫ్ మేనేజర్) మొబైల్ నెం.91609 49910, ఇ-మెయిల్ ఐడి: sbi.10077@sbi.co.in, ఆస్తి తనిఖీ కొరకు : 98660 27578.

ఇ.-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8(6)కు 9(1) నిబంధనలతో చదువబడు (సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద బ్యాంకునకు తనఖా చేసిన స్థిరాస్తుల అమ్మకము) SARFAESI చట్టం 2002 ప్రకారం సెక్షన్ 13(4) క్రింద దిగువ తెలిపిన ఆస్తి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిగా దిగువ సంతకందారు భౌతిక స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకు బకాయిలు రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన తనఖాపెట్టిన ఆస్తి/ఆస్తుల ఈ-వేలం (SARFAESI చట్టం 2002 క్రింద) "ఎక్కడ ఎలా వున్నది అక్కడ అలానే" మరియు "అక్కడ ఏమున్నదో అదే" పద్ధతి పై నిర్వహించబడుతుందని సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది మరియు నియమ నిబంధనలు దిగువ తెలుపబడినవి.

ఋణగ్రహీత(లు) : మెస్సర్స్ శ్రీ రాఘవేంద్ర వేర్‌హౌసింగ్, 65-9-1/సి, గర్ల్స్ పాలిటెక్నిక్ ఎదురుగా, మెహర్‌నగర్, కాకినాడ-533003. వేరొక చిరునామా: మెస్సర్స్ శ్రీ రాఘవేంద్ర వేర్ హౌసింగ్, ఆఫీస్ చిరునామా: సంప్రదించవలసిన వారు: మేనేజింగ్ పార్టనర్ : శ్రీ బాల గాంధీరాజు జంపాన, తండ్రి: నరసింహరాజు, డి.నెం.2-62-8, పెద్దిరెడ్డివారి వీధి, శాంతినగర్, కాకినాడ-533004. హామీదారులు: 1) శ్రీ బాల గాంధీరాజు జంపాన, తండ్రి: నరసింహరాజు, 65-9-1/సి, గర్ల్స్ పాలిటెక్నిక్ ఎదురుగా, మెహర్‌నగర్, కాకినాడ-533003. 2) శ్రీమతి పద్మావతి జంపాన, భర్త: బాల గాంధీరాజు, 65-9-1/సి, గర్ల్స్ పాలిటెక్నిక్ ఎదురుగా, మెహర్‌నగర్, కాకినాడ-533003. 3) శ్రీ సాయిరాజ్ జంపాన, తండ్రి: బాల గాంధీరాజు, 65-9-1/సి, గర్ల్స్ పాలిటెక్నిక్ ఎదురుగా, మెహర్‌నగర్, కాకినాడ-533003. 4) శ్రీ సీజన్స్ లాజిస్టిక్స్ ప్రైవేట్ లిమిటెడ్, ప్రాతినిధ్యం వహిస్తున్న డైరెక్టర్: శ్రీ బాల గాంధీరాజు జంపాన, తండ్రి: నరసింహరాజు, ప్లాటు నెం.59, అమర్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ, కావూరి హిల్స్, మాదాపూర్, హైదరాబాద్-500034.

డిమాండ్ నోటీసు తేది: 01-07-2022 డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం: తేది.30-06-2022 నాటికి రూ.6,00,06,891/- + భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి.

ప్రస్తుత బకాయి మొత్తం: తేది.30-04-2026 నాటికి రూ.10.76 కోట్లు + తేది.01.05.2026 నుండి భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి (మునుపటి జమలు మినహాయించిన తరువాత).

షెడ్యూల్ ఆస్తి వివరములు: ఆస్తి ఐడి : SBIN8911995166

తూర్పుగోదావరి జిల్లా, కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, కాకినాడ సబ్ రిజిస్ట్రీ, కాకినాడ అర్బన్ మండలం, కాకినాడ పట్టణం, సూర్యరావుపేట గ్రామం, విద్యుత్ నగర్, బ్లాకు నెం.68, వార్డు నెం.29, కొత్త సర్వే నెం.180లోని ఎ.14.65 సెంట్లు మొత్తం విస్తీర్ణంలో ఉత్తరం వైపున మధ్య భాగంలోని ఎ.3.02 సెంట్లు విస్తీర్ణంలో 1560 చ॥గ॥లు విస్తీర్ణం గల ఖాళీ స్థలం యావత్తు ఆస్తి ఐడియల్ కాలేజీ ఆఫ్ ఆర్ట్స్ & సైన్స్ సొసైటీ పాలక మండలి వారిచే ఎగ్జిక్యూట్ చేయబడిన తూర్పు గోదావరి జిల్లా, కాకినాడకు చెందిన శ్రీ జంపాన సాయిరాజ్, తండ్రి: బాల గాంధీరాజు గారి పేరున కలదు. (రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం. 3193/2019 తేది:28-03-2019 ప్రకారం) హద్దులు మరియు కొలతలు: తూర్పు: 195.6 అ॥లు – ఐడియల్ కాలేజీకి చెందిన స్థలం, ఉత్తరం : 70 అ॥లు – నాస్టీ వీధి (మున్సిపల్ రోడ్డు), దక్షిణం: 70 అ॥లు – ఐడియల్ కాలేజ్ ద్వారా నిర్వహించబడుచున్న స్థలం, పడమర : 206 అ॥లు – ఐడియల్ కాలేజ్ ద్వారా నిర్వహించబడుచున్న స్థలం. పైన తెలిపిన హద్దులలోని 1560 చ॥గ॥ల ఖాళీ స్థల విస్తీర్ణం అన్నీ ఈజిమెంట్ హక్కులు మరియు ఉమ్మడి దారులు మొ॥ వాటితో కలదు.

రిజర్వు ధర : రూ.4,68,00,000/- ధరావత్తు : రూ.46,80,000/- బిడ్ పెంపుదల : రూ.50,000/-

ఇ-వేలం తేదీ : 05-06-2026 సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

ఆస్తి తనిఖీ తేది మరియు సమయం: తేది: 16-05-2026 నుండి 04-06-2026 వరకు ఉ॥10.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు

1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క వెబ్ సైట్ : www.sbi.co.in/web/sbi-in-the-news/auction-noticesలో ఏర్పాటుచేసిన లింకును రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఇయండి, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ M/s. PSB Alliance & M/s. Baanknet యొక్క ఇ-వేలం పోర్టల్ : https://baanknet.com/eauction-psb/x-login & https://baanknet.com & టోల్ ఫ్రీ ఫోన్ నెం.: 91 - 8291220220, Mail ID : support.baanknet@psballiance.comను సంప్రదించండి. 2) ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మరియు చట్టపరమైన/నాన్ స్టేటటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, ఎస్సెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలు దారే భరించవలెను.

గమనిక-1: ఆస్తి గల బిడ్డర్లు ఇ-వేలం తేదీలోపు PSB Alliance యొక్క వెబ్‌సైట్ https://baanknet.com నందు ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి (Pre-Bid EMD) జమ చేయవలెను.

గమనిక -2 : ఆదాయపు పన్ను చట్టం 1961లోని సెక్షన్ 194-1A ప్రకారం అమ్మకంలో భాగంగా అమ్మకం విలువ రూ.50,00,000/- (యాభై లక్షల రూపాయలు) మరియు అంతకంటే ఎక్కువ ఉన్నచో సదరు మొత్తముపై TDS @ 1% వర్తిస్తుంది. కావున సఫలీకృత బిడ్డరు/కొనుగోలుదారు గవర్నమెంట్ గైడ్‌లైన్స్ ధర లేదా అమ్మకం ధరలో ఏది ఎక్కువైతే దానిలో 1% TDS ను తగ్గించుకొని సదరు మొత్తమును ఆదాయపు పన్ను డిపార్ట్‌మెంట్ యొక్క ఫారం నెం.16-బి నందు జమచేయవలెను మరియు సదరు ఒరిజినల్ TDS సర్టిఫికెట్‌ను బ్యాంకు వారికి సమర్పించవలెను. (వ్యవసాయ భూమి కాకుండా కేవలం స్థిరాస్తికి మాత్రమే వర్తించును).

తేది:14-05-2026, ప్రదేశం: విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

సుర్రో.. మొర్రో

- ఎండల ధాటికి హడలిపోతున్న జనం
- పగలు, రాత్రి ఒక్కటే ఉక్కపోత
- నిర్మానుష్యమవుతున్న రహదారులు



రాజానగరంలో నిర్మానుష్యంగా ఉన్న జాతీయ రహదారి

రాజానగరం/రాయవరం: వేసవి ఎండల తీవ్రత రోజు రోజుకూ పెరిగిపోతోంది. పగలు, రాత్రి అనే తేడా లేకుండా ఉక్కపోతతో జనం ఉక్కిరిబిక్కిరవుతున్నారు. ఇష్టానుసారంగా విద్యుత్ కోతలు విధించడంతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. ఉదయం 11 గంటల నుంచి ఎండ తీవ్రత పెరిగిపోతుండడంతో బయటకు రావాలంటేనే జనం హడలిపోతున్నారు. రహదారులు నిర్మానుష్యంగా దర్శనమిస్తున్నాయి. సాయంత్రం 6 గంటలు దాటిన తరువాత కూడా ఉష్ణోగ్రత ప్రభావం తగ్గడం లేదు. 38 నుంచి 40 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. నిన్న మొన్నటి వరకు అడపా దడపా వర్షాలు కురిసినా వాతావరణంలో వేడి ఏమాత్రం తగ్గడం లేదు. వృద్ధులు, చిన్నారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. శుక్రవారం మధ్యాహ్నం 39 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. దీంతో రాజానగరం వద్ద జాతీయ రహదారిపై కర్ఫ్యూ వాతావరణం దర్శనమిచ్చింది. ఆర్టీసీ బస్సులు మినహా లారీలు, ఆటోలు కూడా పెద్దగా తిరగని పరిస్థితులలో రాజానగరం, దివాన్‌చెరువు, లాలాచెరువు కూడళ్లు జన సంచారం లేక వెలవెలబోయాయి. ఉదయం 11 నుంచి సాయంత్రం 4 గంటల వరకు తప్ప నిసరైతేనేగాని జనం బయటకు రావడం లేదు. ఆ సమయంలో దాహార్తిని తీర్చే కూల్‌డ్రింక్స్, జ్యూస్‌ల విక్రయాలు అంతంత మాత్రంగా ఉంటున్నాయని విక్రయదారులు వాపోతున్నారు. ఎండలు ముదిరిపోవడంతో కూలీలు పనులకు వచ్చేందుకు విముఖత చూపుతున్నట్లు రైతులు చెబుతున్నారు.



పసలపూడిలో నిర్మానుష్యంగా ఉన్న మండపేట-కాకినాడ ప్రధాన రహదారి



జన సంచారం లేని నన్నయ యూనివర్సిటీ సమీపంలోని రోడ్డు

సాక్షి క్లాసిఫైడ్స్

Real Estate

PLOT FOR SALE
■ Open Plot విస్తీర్ణం 4163.27 చ.గజాల ప్లాటు నెం. 622 అమ్మకానికి కలదు. APIIC గ్రోత్‌సెంటర్, గుండ్లపల్లి,ఒంగోలు జిల్లా AP. సంప్ర : సురేష్, 9133343652 [H-783697]

Services

BUSINESS OFFER
■ITR/Salary Slip లేకుండా 48 గంటల్లో హోమ్‌లోన్ పొందడం కష్టం కాదు. Home First మీకు సహాయం చేయడానికి, సలహాలకి కాల్ చేయండి : 7406393937 [HA-575]

ఈ సెక్షన్‌లో ప్రకటనల కొరకు
సాక్షి క్లాసిఫైడ్స్
నాలుగు లైన్లకు రూ. : 400/-
అదనపు లైనుకు రూ. : 90/-
GST 5% Extra
సర్వే నెం.264, ADB రోడ్, రాజానగరం.
ఫోన్స్: 0883-2483010

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.